ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 19 | మార్చి | 2025 | పేజీలు: 7

## ఏజెన్సీలో పారా మెడికల్ కాలేజీ పేరిట

# నిలువు దోపిడి

**ఒకేషనల్ కాలేజీలో.. నిబంధ నలకు నీళ్లు**
**కనీస సౌకర్యాలు నిల్లు- వృత్తి విద్య అంతా ఉలక్కే.....**
**అధిక ఫీజులు వసూలు చేస్తూ అప్పనంగా దోచేస్తూ......**
**లక్షలు ముట్ట చెప్పాలి - కోట్లు కొల్లగొట్టాలి**
**అనుమతుల పేరుతో అడ్డగో లుగా నకిలీ పత్రాలు**
**చదువు దేవుడెరుగు- నిండా దోపిడే.....**
**పరీక్ష రాయకున్నా, కాలేజీ కి వెల్ల కున్నా డబ్బులిస్తే పాస్**
**కన్నెత్తి చూడని పాలకులు, అధికారులు**



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సుల పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో అ మాయక గిరిజనులను నిలు వున దోచుకుంటున్నారు. అధి కారుల నిర్లక్ష్యం, అసమర్థత వల్ల ఏజెన్సీలో విద్యా వ్యాపా రులు విచ్చలవిడిగా తమ వ్యాపారాలను మూడు పు వ్వులు ఆరుకాయలుగా కొన సాగిస్తూ నిలువునదోచుకుం టున్నారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు ఈ విద్యా వ్యాపా రానికి ఒడిగడుతున్నారు. అ టు ప్రభుత్వ ఉపాధ్యాయులు గా పని చేస్తూనే ఇటు ప్రైవేటు లోనూ విద్యా వ్యాపారం కొన సాగిస్తున్నారు. ముఖ్యంగా ఏ జెన్సీ ప్రాంతాలలో అమాయక గిరిజనులను నిండుగా దోచు కుంటున్నారు. వృత్తి విద్యా కో ర్సుల పేరుతో పెద్ద మొత్తంలో ఫీజులు గుంజుతూ ..మిగతా 2లో

## థర్మల్ కేంద్రాలకు సరిపడా

# బొగ్గు రవాణా చేయాలి

**విద్యుత్ డిమాండ్కు తగినట్లుగా**
**బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరగాలి**
**అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్తలు పాటించాలి**
**ప్రతీ ఉద్యోగి 8 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకోండి**
**అన్ని ఏరియాల జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం**




**రామకృష్ణాపూర్, మార్చి 18(ప్రజాజ్యోతి):** తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణితో ఇంధన ఒప్పందం ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు రోజుకు కనీసం 50 రేకుల వరకు బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ..మిగతా 2లో

# నేరల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి

బెల్లంపల్లి, మార్చి 18(ప్రజాజ్యోతి) మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు నియంత్రించేందుకు, ప్రజలకు దగ్గర అయ్యేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు. మంగళవారం రాత్రి మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎమ్ వి కే 5 ఇంక్ లైన్ గ్రామంలో రామగుండం కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ జా (ఐపీఎస్) , మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను, ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా ..మిగతా 2లో





## నేరల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం


మొదటి పేజీ తరువాయి...

కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా వంటి విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజాలు గ్రహించాలని అన్నారు. మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుంది, వారి రక్షణ కోసం షి టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు..వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చేక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మీ గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.

అలగే సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దు అని, ఎవరైనా సైబర్ నేరాల కు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. గుడుంబా తయారీకి సంబంధించిన బెల్లం పానకం తో పాటు తదితర వస్తువులను స్వాధీనం చేసుకొని గ్రామ చివరలో వాటిని వదిలేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాదారం ఎస్సై సౌజన్య, పోలీస్ సిబ్బంది ,ప్రజలు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి రైల్వే గేటు మూసివేత

**రామకృష్ణాపూర్, మార్చి 18(ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి రైల్వే గేటు నం-57ను 10రోజులు మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 19 నుంచి 29 వరకు మూసివేస్తున్నట్లు తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరపాలని సూచించారు.


SOUTH CENTRAL RAILWAY

# ఏజెన్సీలో పారా మెడికల్ కాలేజీ పేరిట
# నిలువు దోపిడి

మొదటి పేజీ తరువాయి...

బహిరంగం గా దోచుకుంటున్నారు. ఇటు అమాయక పేదలను, అటూ అమాయక గిరిజనులను దో చుకోవడమే కాకుండా అటు ప్రభుత్వానికి సైతం మోసం చే స్తున్నారు. ఉన్నతాధికారుల కళ్లుగప్పి అందిన కాడికి దండు కుంటున్నారు. తనిఖీల నిమి త్తం వచ్చే అధికారులను డబ్బు ఎర చూపి బుట్టలో వేసు కుం టున్నారు. వృత్తి విద్యా కోర్సు లలో మంచి ఆకర్షణ నియమై నా అవకాశాలు చూపుతూ త ప్పకుండా ఉద్యోగాలు వస్తాయ ని, జాబ్ గ్యారంటీ, డిప్లొమా కోర్సులు అనేకం అందుబాటు లో ఉన్నాయి అంటూ ఇలా అనేక రకాలుగా నిరుద్యోగు లను, యువకులను, విద్యార్థు ల ను ఆ కాలేజీలో చేర్చుకుం టూ నిలువునా దండుకుంటు న్నారు. ఉచిత విద్యా, ఉచిత వృతి విద్యా కోర్సులు బోధించ డం జరుగుతుంది అంటూ అ మాయక యువకులకు కుచ్చు టోపి వేస్తున్నారు. కాలేజీలో చేర్చుకున్న అనంతరం వారికి చుక్కలు చూపిస్తున్నారు. నిబంధనల కు పూర్తి గా తిలో దకాలు ఇస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పట్టిం చుకోవడం లేదు. ఒక రకంగా చెప్పాలంటే వారి వద్ద ప్రభుత్వ నిబంధనలు ఏమీ పనిచేయ వు. కనీస మౌలిక సదుపాయా లు కూడా కల్పించలేక పోతు న్నారు. తనిఖీ ల నిమిత్తం వ చ్చిన అధికారులను డబ్బు తో లొంగ తీసుకుంటున్నారు. లక్షల్లో చెల్లిస్తూ కోట్లు దండు కుంటున్నారు. అనుమతుల పేరుతో అడ్డు గోలుగా నఖిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ యంత్రాంగం ను తప్పుదోవ ప ట్టిస్తున్నారు. ఇక్కడ కేవలం కాలేజీకి వస్తే చాలు, లేదా కాలే జీకి రాకున్నా ఉచితంగా పాస్ చేయ బడుతుంది. అధిక డ బ్బులిస్తే మెరిట్ మార్కుల జా బితా కూడా అందజేయడం జరుగుతుంది. అంటూ నమ్మిం చి మరీ మోసం చేస్తున్నారు.ఈ విద్యా వ్యాపారం ఎక్కువగా ఏ జెన్సీ ప్రాంతాలలో జరుగుతోం ది. అమాయక ఆదివాసి గిరిజ న యువతకు అనేక రకాలుగా ఆఫర్లు చూపిస్తూ, గ్యారంటీ జాబ్ అంటూ వృత్తి విద్యా కో ర్సుల్లో చేరండి ఉచితంగా శిక్ష ణ నైపుణ్యాలను పెంపొందిం చుకోండి అంటూ ఉసిగొలుపు తూ యువకులకు కుచ్చుటోటి వేస్తున్నారు. ప్రభుత్వ కళాశా లల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల ను సైతం ఇందులో ప్రవేశాలు కల్పిస్తున్నారు. అ టూ ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత తో పాటు ఇటు వృత్తి విద్యా కో ర్సులో కూడా ఉత్తీర్ణత సాధిం చినట్లు ధృవీకరణ పత్రాలు సృ ష్టించి అందజేస్తున్నారు. కొంద రు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపా ధ్యాయులు ఈ వ్యాపారానికి తెర లేపుతూ అటు ప్రభుత్వా నికి ఇటు నిరుద్యోగులకు తీర ని అన్యాయం చేస్తున్నారు. అ నేకమంది ఇదే వ్యాపారాన్ని ఎంచుకొని అటు ప్రభుత్వాన్ని, ఇటు నిరుద్యోగ యువతను మోసగిస్తున్నారు. ఇటు యువ తను కూడా తప్పుదోవ పట్టి స్తున్నారు. విధులకు హాజరు కాకుండా కాలేజీలో ప్రతినిత్యం ఉంటూ గ్రామీణ ప్రాంతాలలో తిరుగుతూ యువతకు గాలం వేస్తూ కాలేజీలో చేర్చుకుంటు న్నారు. అటు ప్రభుత్వ పాఠశా లల్లో చదువుతూ అక్కడ కూ డా పాఠశాలలకు వెళ్లకుండానే లాంగ్ లీవ్ పేరట ఒక పత్రము రాసి రిజిస్టర్ లో పెట్టి సునాయ సంగా విధులకు ఎగనామం పె డు తున్నారు. ఎలాంటి అర్హత లు లేని ఇతరులను, ప్రైవేటు వ్యక్తులను, బినామి టీచర్లను నియమించుకొని లేదా పక్కనే ఉన్న ఉపాధ్యాయులకు తమ విధుల గురించి అప్పగించి వి ధులకు ఎగనామం పెడు తు న్నారు. సెలవు పత్రాన్ని రాసి చ్చి ఎవరైనా అధికారులు వస్తే ఈ లీవ్ ను చూపించాలని లే దంటే హాజరు వేయాలని చూ పిస్తూ ఉన్నతాధికారులను త ప్పుదోవ పట్టిస్తున్నారు. అకస్మాత్తుగా అధికారులు తనిఖీ నిమిత్తం వస్తే సెలవు పత్రం కనిపిస్తుంది. లేకుంటే విధులకు హాజరైనట్లు రిజిస్టర్లు సంతకం రికార్డు అయి ఉం టుంది. ఇది ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో ఎక్కువగా మా రుమూల గ్రామీణ ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలలో జరుగు తోంది. దొరికితే దొంగ లేకుంటే దొరగా వ్యవహరిస్తున్నారు. కొం దరు విద్యా వ్యాపారులు ఉన్న తాధికారులతో మీ లాకత్ అ యి విచ్చలవిడిగా ఈ వ్యాపా రానికి ఒడిగడుతున్నారు. బరి తెగించి కొందరు ఉపాధ్యాయు లు ప్రైవేటు వ్యాపారానికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నా రు. వేలాది రూపాయలు ప్రతి నెల వేతనాల రూపంలో పొం దుతూనే ఇటు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడు తున్నారు. నిరుద్యోగులకు ప్ర భుత్వం నుంచి రావాల్సిన ఫీ జు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలను పెద్ద మొత్తంలో తప్పుడు రిజిస్టర్లు, రికార్డులు చూపిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. చదువు లు చెప్పకుండా ఫీజు రియంబ ర్స్మెంట్ రూపంలో పెద్ద మొత్తం లో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కూడా కాజేస్తున్నారు. ఒక్కొక్క పాఠశాలలో ఐదు నుంచి 1000 మంది విద్యార్థు లను చేర్చుకొని ఈ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రతి సంవత్స రం లక్షలాది రూపాయలు ఇ టు ప్రభుత్వం నుండి, అటు విద్యార్థుల నుండి వసూలు చేస్తూ జేబులు నింపుకుంటు న్నారు. నాకు మూడు కోట్ల బ కాయిలు రావాల్సి ఉందని ఓ ప్రైవేటు కళాశాల యాజమా ని ప్రజా జ్యోతి తో అనడం చూ స్తే ఎంత దోచు కుంటున్నారో ఇట్టే తెలిసిపోతుంది. పరీక్షల సమయంలో అధికారులతో, పాటశాల యాజమాన్యం తో మీలాకత్ అయ్యి విద్యార్థుల ను పాస్ చేయించు కుంటు న్నారు అంటే వారి ది ఎంత పెద్దగా నెట్ వర్క్ ఉందో ఇట్టే తెలిసిపోతుంది. ఈ ఉత్తీర్ణత సాధించడం కోసం కూడా యు వకుల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు తెలుస్తోం ది. మంచి ర్యాంకులు రావాలం టే లక్షలాది రూపాయలు వె చ్చించాల్సి ఉంటుందని, వేలా ది రూపాయలు వసూలు చే స్తూ నిరుద్యోగులకు కుచ్చుటో పి వేస్తున్నారు. ఇక నైనా ఈ వృత్తి విద్యా, పారా మెడికల్ కళాశాలల పై ఉన్నతాధికారు ల పర్యవేక్షణ, దృష్టి సారించ వలసిన అవసరం ఎంతైనా ఉంది.

# థర్మల్ కేంద్రాలకు సరిపడా
# బొగ్గు రవాణా చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఉందన్నారు. ఈ నేపథ్యంలో రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. ముఖ్యంగా చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం, మజ్జిగ సరఫరా కు ఏర్పాట్లు చేసుకోవడం, రెస్టు షెల్టర్ల వద్ద కూలర్లను , అన్ని యంత్రాల్లో ఏసీ సరిగా పనిచేస్తుందా లేదా పరిశీలించాలన్నారు. రానున్న మూడు నెలల్లోనూ విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, రవాణాకు విఘాతం కలగకుండా అన్ని కాంట్రాక్టులను ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ ఏడాది నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందే చేరుకున్న కిష్టారం ఓసీ, పీకే ఓసీ-4, జీడీకే-5 ఓసీ, ఆర్జీ ఓసీ-2, ఆర్ కే -6 ఇంక్లైన్, ఆర్కే న్యూటెక్, ఎస్సార్పీ ఓసీ-2 గనుల అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు.

కంపెనీ ఆస్తుల పరిరక్షణకు ఎస్టేట్స్, రక్షణ విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆక్రమణలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కంపెనీలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి కూడా భోజన విరామం మినహా మిగిలిన 8 గంటల సమయాన్ని పూర్తిగా కంపెనీ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేసేలా ప్రతీ ఒక్క అధికారి చైతన్య పరచాలని పునరుద్ఘాటించారు. డ్యూటీల విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నా, మస్టర్ పడి బయట తిరుగుతున్నట్లు తెలిసినా వారిపై వెంటనే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వాళ్లు ఎవరైనా సరే ఉపేక్షించొద్దన్నారు. కంపెనీ మరో



వందేళ్లు మనుగడ సాగించాలంటే పని సంస్కృతి మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్టీపీపీలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం అవడం పట్ల సీఎండీ హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో మిథనాల్ ఉత్పత్తి చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్)ఎస్ డి ఎం.సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలను అసెంబ్లీలో చర్చించాలి

**సమస్యలను పరిష్కరించకపో తే అసెంబ్లీని ముట్టడిస్తాం**

**సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్**

**అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత**





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి)** అంగన్వాడీ ల సమస్యలను అసెంబ్లీలో ప్రాస్తావించి వాటిని పరిష్కరించాలని, సమస్యలు పరిష్కరించక పోతే అసెంబ్లీ ని ముట్టడిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, అంగన్వాడీ యూనియ న్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.సుని త హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలేక్టరేట్ ఎ దుట మంగళవారం ధర్నా ని ర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయి వేటీకరణ విధానాల ద్వారా ఐసిడిఎస్ ని క్రమంగా నిర్వీ ర్యం చేయాలని చూస్తుందని అన్నారు, ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధా నం చట్టాన్ని తెచ్చిందని,ఇది అ మలు జరిగితే ఐసిడిఎస్ స్వ తంత్రంగా ఉండదని, ఐసిడిఎ స్ లో అనేక మార్పులు చోటు చేసు కుంటాయని అన్నారు. ఐసిడిఎస్ లేకుండా పోయే పరి స్థితికి దారితీస్తుందని అన్నా రు.దేశవ్యాప్తంగా అంగన్వాడీ లందరూ ఐసిడిఎస్ పరిరక్షణ బలోపేతంకోసం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏటా బడ్జెట్ లో ఐసిడిఎ స్ కు నిధులు తగ్గిస్తూ నిర్వీ ర్యం చేస్తున్నదని ఆరోపించా రు. ఈ విధానాలకు వ్యతిరేకం గా గట్టిగా నిలబడాల్సిన బా ధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై పై ఉంది కానీ ఆ అంశాలను కాం గ్రెస్ ప్రభుత్వం మర్చిపోయింద ని, అనేక హామీలతో అధికారం లోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలకు భిన్నంగా వ్యవహరి స్తుందని అన్నారు. ఐసిడిఎస్ రక్షణకు వ్యతిరేకంగా అత్యధిక దుర్మారంగా కేంద్రం చేసిన నిర్ణ యాలకు రాష్ట్రంలో అమలు చేయాలని చూడడం అన్యా యం అన్నారు. పీఎం శ్రీ స్కూ ల్, సంచార అంగన్వాడీ కేంద్రా లను రాష్ట్రంలో ఏర్పాటు ఐసి డిఎస్ ను నిర్వీర్యం చేస్తాయ ని పేర్కొన్నారు. పేద పిల్లల ఆరోగ్య భద్రత, ప్రీ స్కూల్, గ ర్భిణీ స్త్రీల పౌష్టిక ఆహారం ప్ర మాదంలో పడేస్తున్నారని అన్నారు. ఈ ఐసిడిఎస్ వ్య తిరేక విధానాలను రాష్ట్రంలో వెంటనే ఆపాలని, ఎన్ ఈ పి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని, అంగ న్వా టీచర్స్, హెల్పర్స్ కు ప్రభు త్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాల ని. పర్మినెంట్ చేయాలని కోరు తూ 48 గంటల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, ఎం గంగన్న, సహాయ కార్యదర్శి ఎస్ నవీన్ కుమార్, నాయకులు దర్శనా ల నగేష్ అంగన్వాడీ యూని యన్ జిల్లా అధ్యక్షులు డి వెం కటమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యు లు డి. సునీత, జె. సుభద్ర నా యకులు ముక్త పంచ పుల, న ర్మదా, మల్లికాంబ, నజీమ, లక్ష్మి, భాగ్రశ్రీ, విశాఖ, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరేస్ట్



**కడెం, మార్చి 18 (ప్రజా జ్యోతి):** కాంగ్రేస్ ప్రభుత్వ వైఖరికి నిరస నగా బిఆర్ ఎస్ పార్టీ తలపెట్టి న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమా నికి వెళ్లకుండా మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటల సమయం లో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కమ్మల స్వామిని కడం పోలీస్ లు ముందస్తుగా అరెస్ట్ చేశా రు. ఈ అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల నా యకులు కల్వకుంట్ల నరేష్, చిట్యాల రవి, షేక్ అతిక్, పం దిరి సుధన్ లు ఉన్నారు.

# మంద కృష్ణ మాదిగ త్యాగానికి నిలువెత్తు నిదర్శనం ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం

**ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకుల్లో వెలుగులు.**

**ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పెళ్లి నవీన్**



**నార్నూర్ మార్చ్ 18(ప్రజా జ్యోతి)** మాదిగ- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేసి రాజకీయ పార్టీలు ఆఫర్ చేసిన పదవులు ,టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్టాలు , నష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే ముప్పై ఏళు ్లగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దాని వల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పెళ్లి నవీన్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం గత 7 రోజులుగా నిరాహార దీక్షలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు.వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు.కావున ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బతీయాలని పాలకులు ఎన్నో కుట్రలు చేసిన వాటన్నిటినీ ఛేదించి ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ కాపాడుకున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి తక్షణమే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ నిరసన దీక్ష శిబిరంలో పాల్గొన్నవారు.. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కామ్లే సుదర్శన్ మాదిగ ఉపాధ్యక్షులు హనుమంత్ కామ్లే మాదిగ మండల ప్రధాన కార్యదర్శులు చిప్పకుర్తి విజయ్ మాదిగ శనిగారపు నారాయణ మాదిగ మైలారం ప్రభాకర్ మాదిగ జిల్లా పెళ్లి కిరణ్ మాదిగ సదాశివ్ మేటె సూర్యవంశి పండరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్**

**మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై ప్రత్యేక నిఘా**

**సోషల్ మీడియాలో వదంతు లను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు**

**ప్రజలు సంయమనం పాటించాలి**

**ఎలాంటి సందేహాల కైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించాలి**

**అత్యవసర సమయాలలో డయల్-100ను వినియోగించుకోవాలి**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18,( ప్రజా జ్యోతి)** మత విద్వేషాలను రెచ్చగొట్టే లా సోషల్ మీడియాలో వదం తులను వ్యాప్తి చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరించారు. సోష ల్ మీడియాలో వచ్చే వదంతు లను ప్రజలు నమ్మవద్దని సం యమనం పాటిస్తూ ఉండాల ని, ఎలాంటి సందేహాల కైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. అర్థరహితంగా, ఇతర వర్గాల ను కించపరిచేలా వాట్సాప్ ల ద్వారా గాని, ఫేస్బుక్, ఇన్ స్టా గ్రామ్ లలో సోషల్ మీడియా లో పోస్టులను చేసిన వారిపై కే సులు నమోదు చేయబడతా యని హెచ్చరించారు. జిల్లా పో లీసు యంత్రాంగం అహర్నిశలు అప్రమత్తంగా ఉంటూ మత వి ద్వేషాలను రెచ్చగొట్టే వారి ని క నుగొని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లాఎస్పీ తెలిపారు. ప్రజలు ఎలాంటి స మాచారానైనా జిల్లా పోలీసు యంత్రాంగానికి తెలియజే యా లని అత్యవసర సమయాలలో డయల్ - 100 వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ తెలిపా రు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణను చేపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.



## ఉగాది కానుకగా

# నూతన పీఆర్సీ ప్రకటించాలి

### రిటైర్డ్ ఉద్యోగ,ఉపాధ్యాయుల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు నల్ల రత్నాకర్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా ఉద్యోగులకు నూతన పిఆర్సి తక్షణమే ప్రక టించాలని బిజెపి ఉపా ధ్యా య,ఉద్యోగ జిల్లా అధ్యక్షుడు నల్ల రత్నాకరణ్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మా ట్లాడుతూ తాము అధికారం లోకి వస్తే తక్షణమే ఏక మొ త్తంలో 3 డి ఎలు చెల్లి స్తామ నీ, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన ర్ల సమస్యలన్నీ పరిష్కరిస్తా మనీ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందని అనుకున్నట్లే అధికారం హస్త గ తమైందీ కానీ ఆశించినట్లు జర గడం లేదని అన్నారు. ఒకే ఒక్క డిఎ ప్రకటించీచేతులు దు లుపుకుందీ ప్రభుత్వం అని విమర్శించారు. నగదు రహిత చికిత్స మాటే లేదని, మిగతా డిఎల ముచ్చటా లేదని, నూత న పీఆర్సీ ఊసే లేదని అన్నా రు. 5 డిఎలూ పెండింగ్ లో ఉ న్నాయని, ఆ డిఎ లు ఎప్పు డూ ఇస్తారో, అట్లే నూతన పీ ఆర్సీ ముచ్చటెప్పుడో? కావు న ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో నే ప్రభుత్వం నూతన పీఆర్సీ గురించి తగు నిర్ణయం తీసుకో వాలి అని డిమాండ్ చేశారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయ కుండా ప్రభుత్వం ఉద్యోగ సం ఘాలతో చర్చలు జరిపి ఉద్యో గ, ఉపాధ్యాయ పెన్షనర్ల ప్రధా నసమస్యలు పరిష్కార మ య్యేలా చర్యలు తీసుకోవాల ని, సూపర్ స్పెషాలిటీ ఆసు ప త్రుల్లోనూ నగదురహిత చికి త్స అందించాలని అన్నారు. పెండింగ్ డిఎ లు ప్రకటించాల ని, ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు గానే 398/-స్పెషల్టీచర్లకు ఎపి. జీఓఎంఎస్.28, తేది: 1-3-2 0 19 ప్రకారం నోషన లింక్రిమెం ట్లి స్తూ తక్షణమే తగు ఉత్త ర్వులివ్వాలని, కమ్యూటేషన్ కాలన్నీ 11 సంవత్సరాలకూ కుదించాలని, గత పీఆర్సీ సి ఫా ర్సుల మేరకు 20 సంవత్స రాలకే ఫుల్ పెన్షన్ మంజూరు తదితర సమస్యలూ పరిష్క రించాలని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నల్ల రత్నాకర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో నాయకులు అంకత్ రమేష్, టి ముకుంద రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్నాపూర్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు

# ఘనంగా వీడ్కోలు సమావేశం





**జైనూర్ మార్చ్ 18 (ప్రజాజ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామ పంచాయతీ యందు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల (బాలికల) యందు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం నుంచి పాఠశాలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో వచ్చిన అతిథులకు నృత్యాలతో తిలకించారు ముందుగా చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహాన్ని పూజ చేశారు పాఠశాలకు ముఖ్య అతిథిగా వచ్చిన గ్రామ పెద్దలకు ఆహ్వానం పలికారు విద్యార్థులు అనంతరం గ్రామ పటేల్ గంగాధర్ మాట్లాడుతూ త్వరలో ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలలో మన పాఠశాల విద్యార్థులు దైర్యంగా పరీక్షలు రాసి వంద శాతం ఉత్తీర్ణత పొంది పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు అనంతరం హెచ్ఎం అరుణ మాట్లాడుతూ పాఠశాలలో ఈ సంవత్సరం 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి జైనూర్ వెళ్లడం జరుగుతుంది వారికి మా పాఠశాల యందు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది వారికి అన్ని విధాలుగా పరీక్షలలో పట్టుతో ఉత్తీర్ణత సాధించే విదంగా పాఠశాల యందు మా ఉపాధ్యాయ సిబ్బంది పాటలు భోదించడం జరిగింది నేటితో వారికి వీడ్కోలు తెల్పుతున్నాం మా విద్యార్థులు పదవ తరగతి పాస్ అయి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు అనంతరం పాఠశాలలో రెండు ఏళ్లుగా విధులు నిర్వహించి బదిలీ వెళ్లిన గారుడే దత్త ఉపాధ్యాయుని విద్యార్థులు శాలువతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూసం జగన్నాథ్ రావు దంబి పటేల్ లకడే దిలీప్ రాము ఉపాధ్యాయ సిబ్బంది రాథోడ్ మనిక్ రావు దత్త గజనంద్ ఇంద్రజ పృథ్వీరాజ్ వంకీల తదితరులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు

## ఎస్సీ వర్గీకరణ చట్టంలో వెనకబాటుకు గురైన

# మాదిగలకు న్యాయం జరగాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ.. ఆదిలాబాద్‌లో కొనసాగుతున్న దీక్షలు







**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి)** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గత ఏడు రోజులుగా అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆధ్వ ర్యంలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సు ప్రీంకోర్టు తీర్పును అనుసరించి శాసనసభలో మాట్లాడిన మా టలను నిలుపుకోవాలని, అదే విధంగా ఎస్సీలను ఏబిసిడిలు వర్గీకరించాలని, అన్ని రంగాల లో వెనుకబాటుకు గురైన మా దిగలకు 11% రిజర్వేషన్ పెం చాలని కోరారు. లేనిపక్షం లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రో హం చేసిన పార్టీగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి చరిత్రలో ద్రో హం చేసిన వారవుతారని అ న్నారు. 30 ఏళ్ల సుదీర్ఘమైన పోరాటం కొనసాగిన విధానం అంతా విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో మాదిగల కు సరైన అవకాశాలు రిజర్వే షన్ జనాభా దమాష ప్రకారం గా దక్కలేదని పోరాటం చేశా మని, నేడు ఉద్యోగాలన్నీ మా ల స్వార్థపరులకు దోసి పెడు తూ మాదిగలకు ఉద్యోగాలు రాకుండా తీరని అన్యాయం చే సిన ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి మిగిలిపోతారని పేర్కొన్నారు.కావున తక్షణమే అన్ని అవకాశాలను రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ ఫలాలు సుప్రీంకోర్టు తీర్పు కనుగుణం గా ఇవ్వాలని డిమాండ్ చేశా రు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మా పో రాటాలను కొనసాగిస్తూ న్యా యం జరిగే వరకూ ఉద్యమి స్తామని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో ఆదివాసి మ హిళ ప్రతినిధులు రాయసీడం రమ, రామంచ లక్ష్మి, ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయ కులు ఏం పెల్లి గోవర్ధన్ మాది గ, రామంచ లక్ష్మణ్ మాదిగ, టౌన్ ఇన్చార్జి, మడిపల్లి మనో జ్ మాదిగ, రూరల్ మండలం ఇన్చార్జి, తరుడి శంకర్ మాది గ, తాళ్లపల్లి పోచన్న, ప్రభాకర్, సిరికొండ ప్రమోద్, పుల్లూరి ర వి, నవీన్, వెంకటేష్, తదితరు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సఖీ కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, మార్చ్ 18( ప్రజా జ్యోతి)** కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ పట్టణంలోని సఖి కేంద్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీ కుమ్ర ఈశ్వరి బాయి మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు, పలు రిజిస్టర్లను పరిశీలించి ఇది వరకు నమోదైన కేసుల వివరాలను సఖి కేంద్రం నిర్వాహకురాలు మమతని అడిగి తెలుసుకున్నారు. సఖి ద్వారా మహిళలకు అందించే సేవలపై ఆరా తీశారు. సఖీ కేంద్రాన్ని పరిశు భ్రంగా ఉంచాలని, బాధితులకు ఏదైనా సహాయం కావాలన్నా వారికి సత్వరంగా అందించాలని ప్రధానంగా ప్రతి మండలంలో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.బాధిత మహిళల రక్షణ కోసం వారి సమస్యల పరిస్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు అనంతరం సఖీ కేంద్రానికి వచ్చే మహిళలకు ఇచ్చేకిట్ ను మరియు వసతి సౌకర్యాలను పరిశీలించారు.అనంతరం సఖీ సిబ్బంది ఈశ్వరి బాయి గారిని శాలువాతో సన్మానించారు.ఆమె వెంట జిసిడివో శకుంతల సఖీ సిబ్బంది మమత సుమలత, రమేష్, సత్యశిల, తదితరులు ఉన్నారు.





# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం





### జగదీశ్వర్‌రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం
### కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి క్యాంపు కార్యాలయం వద్ద కంది శ్రీనివాస్ రెడ్డి నిరసన

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి)** అసెంబ్లీలో ఎస్సీ సామాజిక వ ర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్ర సాద్‌ను బీఆర్ఎస్ నేతలు అ వమానించేలా వ్యాఖ్యలు చే యడం దుర్మార్గమని, వారి అ హంకారానికి నిదర్శనమని కాం గ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఇటీవల మాజీ మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అనుచిత వ్యా ఖ్యలను ఖండిస్తూ వారి ఫ్లెక్సీని దహనం చేశారు. కాంగ్రెస్ శ్రేణు లతో కలిసి నిరసన వ్యక్తం చే శారు. నిరసన నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భం గా కంది శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ దళితులకు రేవంత్‌రెడ్డి సర్కార్ పెద్దపీట వేసి ఎస్సీ సా మాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్‌ను స్పీకర్‌ను చేస్తే బీఆర్ ఎస్ దురంహకారంగా వ్యవహ రిస్తోందన్నారు. ఆ పార్టీ నేతలు ఆయనను అవమానించేలా స్పీకర్ అన్న కనీస గౌరవం లే కుండా మాట్లాడడం సరికాద న్నారు. ఈ చర్యను యావత్ ఆదిలాబాద్ ప్రజానీకం తరపు న, కాంగ్రెస్ పార్టీ తరపున ము క్తకంఠంతో ఖండిస్తున్నామని చెప్పారు. చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బహి రంగ క్షమాపణలు చెప్పాలం టూ డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమం లో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, యూ త్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చ రణ్ గౌడ్, మావల ఎంపీపీ ద ర్శనాల ఏవన్, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల న ర్సింగ్, కౌన్సిలర్లు కలాల శ్రీని వాస్, బండారి సతీష్, సంద నర్సింగ్, ఆవుల వెంకన్న, యె ల్మెల్వార్ రామ్ కుమార్,జాఫర్ అహ్మద్,మున్సిపల్ కో.ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కు మార్, ఎస్.సి వింగ్ ఆదిలాబా ద్ అసెంబ్లీ సెక్రటరీ పవర్ వసం త్, ఎస్. సి వింగ్ టౌన్ జనరల్ సెక్రటరీ జబాడే సాహెబ్రావు, నాయకులు దొగ్గలి రాజేశ్వర్, దాసరి ఆశన్న, మునిగేల విట్ట ల్, కొండూరి రవి, మానే శంక ర్, మొహమ్మద్ రఫీక్, ఎం.ఏ కయ్యుమ్, తమ్మల చందు, దీపక్ రావు, శ్రీరామ్, సంతోష్, భీమనవేణి రాములు యాద వ్, రాహుల్, భీమనవేణి రవీం దర్ యాదవ్, యాల్ల పోతా రె డ్డి, అంబదాస్, టెలి వసంత్ త దితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యను శాంతియుతంగా పరిష్కరించిన తాండూర్ ఎమ్మార్వో

**బెల్లంపల్లి, మార్చి 18(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బీతాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామంలోని భూ సమస్యను శాంతియుతంగా పరిష్కరించామని తాండూర్ ఎమ్మార్వో ఇమ్రాన్ తెలిపారు. మంగళవారం, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల అధికారుల బృందంతో కలిసి ఈ వ్యవహారాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ, గతంలో అచ్చులాపూర్ గ్రామ శివారు, కొమ్ముగూడెం పరిసరాల్లో సర్వే నం. 542 లోని ఒక గుంట స్థలాన్ని అటవీ శాఖకు కేటాయించగా, దుర్గం చిన్నమ్మ భర్త మొండయ్య కుటుంబానికి కూడా ఇచ్చినట్టు గుర్తించామని తెలిపారు. అయితే, ఈ స్థలానికి ఆనుకొని ఉన్న భూమిపై గ్రామస్థులు, దుర్గం చిన్నమ్మ కుటుంబం మధ్య భూ వివాదం కొనసాగుతోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, మండల గిర్ధవర్, సర్వేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వివాదాస్పద భూమి దుర్గం చిన్నమ్మకు సంబంధించినదికాదని నిర్ధారించారని ఎంఆర్ఓ పేర్కొన్నారు. ఈ నివేదికను మండల అధికారులకు సమర్పించగా, వారు దుర్గం చిన్నమ్మను పిలిచి వివాదాన్ని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పరిష్కరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## గిరిజన వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

### ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి)** ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల కు మెరుగైన విద్యనందించా లని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించా రు. మంగళవారం సిర్పూర్ (టి )మండల కేంద్రంలోని బాలి కల ఆశ్రమ పాఠశాల, పి ఎ చ్ సి వైద్యాశాల లోనివెల్లి పిఓ ఆకస్మికంగా సందర్శించారు. వి ద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారుల ను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్ర తిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అం దించాలని సూచించారు. సబ్జె క్టుల వారీగా విద్యార్థులకు అర్థ మయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. పదవ త రగతి విద్యార్థులు 100% ఉత్తీ ర్ణత పొందేలా చూడాలని సూ చించారు, అదేవిధంగా మెనూ ప్రకారం భోజనం అందించ లే నందున సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు, నిత్యం పారిశు ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంట గది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండే లా తగిన జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నా రు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావా లని ఉపాధ్యాయులకు సూచిం చారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డి సాహసోపేత నిర్ణయం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాసరెడ్డి
### బీసీ రిజర్వేషన్ల పెంపు,ఎస్సీ వ ర్గీకరణ బిల్లు ఆమోదంపైహర్షం
### ప్రజాసేవా భవన్ వద్ద సీఎం, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషే కం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి)** సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం సాహసోపేత, చారి త్రాత్మక నిర్ణయాలతో ప్రజల మెప్పుపొందుతోందని, మరిం త చేరువవుతోందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్ చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నా రు. బీసీల రిజర్వేషన్ 42 శా తం పెంచుతూ అసెంబ్లీలో తీ ర్మానం చేయడం శుభ పరిణా మమని, హర్షించదగ్గ విషయ మని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం తెలిపడం, దశా బ్దాల సమస్యకు పరిష్కారం చూపడంపై హర్షం వ్యక్తం చేశా రు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క ఫ్లెక్సీ లకు క్యాంపు కార్యాలయం, ప్రజాసేవా భవన్ వద్ద పాలా భిషేకం చేసి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నా యకత్వానికి, ప్రభుత్వానికి ఎల్లవేళలా అండగా ఉంటామ ని, తమ సంపూర్ణ మద్దతు తె లియజేస్తున్నామని పేర్కొన్నా రు. ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరపున ప్రభుత్వానికి ధన్యవా దాలు, కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. బడుగు, బలహీ న వర్గాల సాధికారత పెంపొం దించే చర్యలు అని అన్నారు. రాజీవ్ యువ వికాసం కింద యువతకు ఉపాధి అవకాశా లు మెరుగుపడను న్నాయ న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మై నార్టీలు స్వయం సంవృద్ధి సా ధించే దిశగా ప్రభుత్వం ప్రో త్సాహం అందిస్తోందని అన్నా రు. ఈ కార్యక్రమం లో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధ ర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు చరణ్ గౌడ్, మావల ఎం పీపీ దర్శనాల ఏవన్, ఐఎన్టి యూసి జిల్లా అధ్యక్షులుముని గేల నర్సింగ్,కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్,బండారి సతీష్,సంద నర్సింగ్, ఆవుల వెంకన్న, యె ల్మెల్వార్ రామ్



కుమార్,జాఫర్ అహ్మద్,మున్సిపల్ కో.ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కు మార్, ఎస్.సి వింగ్ ఆదిలాబా ద్ అసెంబ్లీ సెక్రటరీ పవర్ వ సంత్, ఎస్. సి వింగ్ టౌన్ జన రల్ సెక్రటరీ జబాడే సాహెబ్ రావు, నాయకులు దొగ్గలి రాజే శ్వర్, దాసరి ఆశన్న,మునిగేల విట్టల్, కొండూరి రవి, మానే శంకర్, మొహమ్మద్ రఫీక్, ఎం.ఏ కయ్యుమ్, తమ్మల చం దు, దీపక్ రావు, శ్రీరామ్, సం తోష్, భీమనవేణి రాములు యాదవ్, రాహుల్, భీమన వే ణి రవీందర్ యాదవ్,యాల్ల పోతా రెడ్డి, అంబదాస్, టెలి వసంత్ తదితరులు పాల్గొ న్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం





**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ టు టౌన్, ట్రాఫిక్, గుడిహత్నూర్ పోలీస్ స్టేషను లను సందర్శించిన జిల్లా ఎస్పీ**

**రహదారి ప్రమాదాలను అరిక ట్టే దిశగా కృషి చేయాలి**

**పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**రిసెప్షన్ మేనేజ్మెంట్ సక్రమంగా నిర్వహించాలి**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి)** శాంత్రి భద్రతల పరిరక్షణ పోలీ సుల ప్రధాన లక్ష్యమని అందు కుగాను పోలీసులు అప్రమత్తంగా ఉండి వారి ప్రాంతాల్లో శాంతి భద్రతలను పరిరక్షించా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జాన్ ఐపిఎస్ పిలుపు నిచ్చా రు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, గుడిహత్నూర్ మండల పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరి శీలించారు. మొదటగా జిల్లా ఎ స్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన ఇరువురు అధికారులు, పోలీస్ స్టేషన్ ను పరిశీలించి పరిశుభ్రతపై పరిశో ధనలు చేశారు. గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిశీలించిన జి ల్లా ఎస్పీ రహదారి ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఉం డాలని సూచించారు. మండ లంలో అసాంఘిక కార్యకలాపాల నిర్వహించకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల ని సూచించారు. ప్రమాదాలు జరగకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ని ర్వహించాలని తెలిపారు. ఆది లాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పట్టణం లో శాంతి భద్రతల పరిరక్షణకై పోలీసు యంత్రాంగం అహర్ని శలు పనిచేయాలని సిబ్బందికి తెలియ జేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సందర్శించిన జిల్లా ఎస్పీ ట్రాఫిక్ సమస్యపై ప్రత్యే కంగా దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుం డా చూడాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ లలో రిసె ప్షన్ మేనేజ్మెంట్ సక్రమంగా ని ర్వహిస్తూ బాధితుల ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించే దిశగా ప్రణాళికను అవలంబిం చాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఉట్నూర్ ఏ ఎస్ పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కరుణాకర్ రావు, ఇ చ్చోడ సిఐ భీమేష్, ఎస్సైలు కే మహేందర్, కే విష్ణు ప్రకాష్, శ్రీ సాయి, మధుకృష్ణ, ఆర్ఎస్ఐ రవీందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

**తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు**



**బెల్లంపల్లి, మార్చి 18(ప్రజాజ్యోతి)** వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ అధికారిక పర్యటనలో భాగంగా మంగళవారం తాండూరు మండలం నర్సాపూర్ గిరిజన గ్రామాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఉచిత నేత్ర వైద్య శిబిరం అవసరం ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్లు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం పదిమందికి ఒక్కొక్కరికి 1000 రూపాయలు ఉచిత డయాబెటిక్ గుర్తింపు శిబిరం మానసిక వికలాంగులకు చేయూత పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ అన్ని రకాల ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం వాసవియన్ జిల్లా 107 కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ హాజరైనారు ముందుగా కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి రక్త పరీక్షలు నేత్ర పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం పల్సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ యొక్క ఆరోగ్య శిబిరంలో 200 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా మాదారం ఎస్ఐ సౌజన్య పంచాయతీ కార్యదర్శి జగదీష్ కంటి పరీక్ష నిపుణులు డాక్టర్ అంజయ్య డయాబెటిస్ పరీక్షల కొరకు ల్యాబ్ టెక్నీషియన్ పీ .సంతోష్ తాండూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు




మైలారపు మధుసూదన్ కార్యదర్శి కాసనగొట్టు మని కృష్ణ కోశాధికారి రాచకొండ మహేష్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు రేణికుంట్ల శ్రీనివాస్ 107 జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ జిల్లా వైస్ గవర్నర్ బాలమోహన్ జిల్లా సర్వీస్ సెక్రటరీ కొంకుముట్టి వెంకటేశ్వర్లు జిల్లా సమీక్ష కార్యదర్శి జిల్లా కోశాధికారి బోనగిరి వేణుగోపాల్ సిర్పా శ్రీకాంత్ రీజన్ చైర్మన్ కేశతి వంశీకృష్ణ జోన్ చైర్మన్ మేడి లావణ్య కాసం భాస్కర్ గందె వెంకటరమణ ఊటూరి నరేష్ చిలువేరి సాయి కృష్ణ ఏం. సంతోష్ ఎస్ సాయి కృష్ణ మైలారపు అక్షయ సామ కల్పన పుల్లూరి సుమతి కొడిపాక మాధురి కాసం సునీత కాసనగొట్టు సాయి కృప తదితరులు పాల్గొన్నారు.



# చదువుకి పేదరికం అడ్డు కాకూడదు

**నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ**

**బుద్ధ రమేష్ ఎం.పి.డి.ఓ కాగజ్ నగర్**



**కాగజ్ నగర్ రూరల్: మార్చి18 (ప్రజాజ్యోతి)** చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ భట్టుపల్లి వారి ఆధ్వర్యంలో ఎం.పీ.డీ.ఓ బుద్ధ రమేష్ కుమారుడు బుద్ధ యశ్వంత్ జన్మదిన సందర్భంగా కాగజ్ నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలోని సిబాపు కాలనీ మరియు మారుతి నగర్ కి చెందిన ఇద్దరు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించడం జరిగినది. అనంతరం ప్రతి పిల్ల వాడు చదువుకోవాలి చదువుకు పేదరికం అడ్డు కాకూడదు అన్న ఆకాంక్షతో పరీక్షలో మంచి ఉత్తీర్ణతతో రానివ్వాలని ఆశిస్తూ బుద్ధ.యశ్వంత్ పుట్టిన రోజున గ్రామ చిన్నారులకు పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులు,బిస్కెట్ ప్యాకెట్లు అందించి సంస్థ సభ్యులు గ్రామ పెద్దలు పిల్లలు కలసి కేక్ కట్ చేశారు. అనంతరం సంస్థ అధ్యక్షులు వంగరి.ప్రవీణ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిరుపేద కుటుంబాలకు మా సంస్థ ద్వారా మాతో అయినంతగా సహాయ సహకారాలు అందిస్తూ ఇప్పటికి పేద ప్రజాలకు ఉపయోగపడే చాలా కార్యక్రమలూ చేశాము ఇక ముందకూడా ఎన్నో కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు అలాగే పుట్టినరోజు కార్యక్రమాలు మరియు వేరే ఏ ఇతర కార్యక్రమాలు జరుపుకోవాలి అన్న పేద ప్రజల మధ్యలో వారికి ఉపయోగపడే విధముగా వారికి సహకారం అందిస్తూ చేస్తే పేద ప్రజలు ఆనందిస్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగరి.ప్రవీణ్. సంస్థ సభ్యులు, అయిల్ల.శంకర్, మద్దెల సురేష్,యూసుఫ్, నల్లూరి.నవీన్ మరియు గ్రామ చిన్నారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాభూమి రథయాత్రను విజయవంతం చేద్దాం



**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్య క్షుడు అగ్గిమల్ల గణేష్ మహారా జ్**
**ఏప్రిల్ 14న ఆదిలాబాద్ డైట్ మైదానంలో మాభూమి రథ యాత్ర ప్రారంభం**
**10 వేల కార్లతో రథ యాత్ర**
**వేలాదిగా వచ్చి విజయవంతం చేయాలని పిలుపు**
**తెలంగాణ బీసీ, ఎస్సీ,ఎస్టీ రాజ్యాధికార జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్తంగా రథ యాత్ర**

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి) తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రై ట్స్, రాజ్యాధికార జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్తంగా డి ఎస్ పి అధినేత డా.విశారదన్ మహారాజ్ చేస్తున్న లక్ష కి.మీ మాభూమి రథ యాత్ర ను విజ యవంతం చేయాలని తెలంగా ణ బీసీఎస్సీ ఎస్టీ రైట్స్ %ఇ% రా జ్యాధికార జేఏసీ,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమ ల్ల గణేష్ మహారాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ధర్మ స మాజ్ పార్టీ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. అ నంతరం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీ సీ, ఎస్సీ, ఎస్టీ ల రాజ్యస్థాప నకు, ప్రజా సమస్యల పరిష్కా రం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో లక్ష కి. మీ మాభూమి రథ యాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు, 3 సంవత్సరాల 3 నెలల పా టు ఈ యాత్ర సాగుతుందని పేర్కొన్నారు.ఏళ్లుగా భూమి కి, అధికారానికి, రాజ్యానికి దూర మై దోపిడీకి గురవుతున్న ప్రజ లకి చైతన్య పరుస్తూ..ప్రజల్లో ఏళ్లుగా పేరుకు పోయిన సమ స్యలను పరిష్కరించేందుకు గ్రామ గ్రామాన రథ యాత్ర సా గుతుందని పేర్కొన్నారు. అగ్ర కులాల ఏళ్లుగా పాలిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ లను మోసం చేస్తున్నాయని, ప్రజల కోసం ధర్మ యుద్ధం చేసేందుకు యాత్ర జరుగుతుందని వివరించారు. బడుగు బలహీనర్గాలకు, అట్ట డుగు కులాల ఆత్మ గౌరవం కో సం చేస్తున్న ఈ యాత్రలో బీసీ ఎస్సీ, ఎస్టీ, అగ్రకులాల పేదలు సైతం పాల్గొని సభను విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, వి విధ మండల, జిల్లా నాయకు లు అన్నెల అడేల్లు, సర్కిల్ న రేష్, బడుగు రాజేశ్వర్, సురే ష్, ధుమ్మ తిరుపతి,ప్రశాంత్, సంతోష్,నవీన్, తొంతికూరి సంతోష్, అగ్గి మల్ల నవీన్, కీ పర్ గంగన్న, సాయి, నర్సింగ్, నిఖిల్, గంగయ్య, రాకేష్, రవి, తదితరులు ఉన్నారు.



# గంజాయిపై ఉక్కుపాదం, కఠిన చర్యలు

**ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**
**అదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఐదుగురిపై కేసు నమోదు, అరెస్ట్**
**ఇద్దరు గంజాయి అమ్మేవారు, ఒక పండించేవాడు, ఇద్దరు సే విం చేవారు పై కేసు నమోదు, అరెస్టు**
**తల్లిదండ్రుల విద్యార్థుల కద లికలపై దృష్టి సారించాలి**
**35 గ్రాముల గంజాయి, ఐదు మొబైల్ ఫోన్లో స్వాధీనం**




ఆదిలాబాద్ బ్యూరో మార్చి 18, (ప్రజా జ్యోతి) యువత గంజాయి మత్తు బారి న పడకుండా తల్లిదండ్రులు వారిపై శ్రద్ధ వహించాలని ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రె డ్డి తెలిపారు. ఆదిలాబాద్ ఒక టో పట్టణ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఐదుగురిపై కేసు నమోదు చేశామని, అందులో ఇద్దరు గంజాయి అమ్మేవారు, ఒక గంజాయి ని పండించే వా డు, ఇద్దరు గంజాయి సేవించే వారు ఉన్నారని తెలిపారు. వీరి వద్దనుండి 35 గ్రాముల గంజాయి, 5 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగిం దని తెలిపారు. గంజాయి అ మ్మినా, సేవించినా, చట్ట ప్రకా రం నేరమని, ప్రతి ఒక్కరిపై కఠి న చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి పరి స్థితుల్లోనూ గంజాయిని ఆది లాబాద్ జిల్లాలో రూపుమాపా లనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జి ల్లా పోలీస్ యంత్రాంగం క్రృత నిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు. గంజాయిని అమ్మి నా, పండించినా, రవాణా చేసి నా, కలిగి ఉన్నా, సేవించి నా ప్రతి ఒక్కరు చట్టం దృష్టిలో నే రస్థులే అని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొ త్తపేట గ్రామానికి చెందిన కృష్ణ పల్లి వంశీ (గంజాయి వ్యాపా రస్తుడు.)కృష్ణ పల్లి మల్లేష్ (గం జాయి వ్యాపారస్తుడు.) కుము రు మహదు లింగుగూడ గ్రామ ఆదిలాబాద్ రూరల్ మండలం (గంజాయి పండించే వ్యక్తి), తుల్జాపూరి అజయ్, శాంతి న గర్ ఆదిలాబాద్. అలాల్ తిరు మలేష్ , శాంతినగర్ ఆదిలాబా ద్ (గంజాయి సేవించే వ్యక్తి) వీరిపై ఆదిలాబాద్ ఒకటవ పట్ట ణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని, వీరిని అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ సునీల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.